● విద్యుత్ కాంతుల్లో 'దక్షిణ మధ్య రైల్వే' భవనం



విద్యుత్ కాంతుల్లో రైల్ నిలయం



కాచిగూడ రైల్వేస్టేషన్



ధగధగ మెరుస్తున్న బొగ్గుబండి రైలింజన్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం అయిన రైల్ నిలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. చారిత్రక కట్టడమైన కాచిగూడ రైల్వేస్టేషన్ భవనం మువ్వన్నెల కాంతులతో మెరిసిపోతోంది. సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయమైన సంచాలన్ భవన్, రైల్ నిలయంలో ఉన్న రైలింజన్‌ను సైతం ఇదే తరహాలో అలంకరించారు.

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి)



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల రంగుల కాంతుల్లో చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్.

చిక్కడపల్లి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి):

19న అవార్డుల ప్రదానం

బర్కత్‌పుర, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి 2025వ సంవత్సరం గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు, జాతీయ ఐక్యత అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ తెలిపారు. నిజామాబాద్ డీఎస్పీ కె.పి శరత్, సంఘసేవకురాలు సబితా ముదిరాజ్, ప్రొఫెసర్ బండా విద్యావతి, మంజరి, డాక్టర్ శాంతాబాయి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి. రాజేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్‌లు డాక్టర్ ఈ శంకర్, డాక్టర్ సీఎస్ జగన్, సంఘసేవకులు భాస్కర్, సిద్దిరెడ్డి, అంబర్‌పేట పోలీస్ ట్రైనింగ్ కళాశాల హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ ముదిరాజ్, విద్యావేత్త పిలోమన్ సర్వేష్వర్, సంఘసేవకులు రిదీష్ జాగీర్‌లకు జాతీయ ఐక్యత అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అంగర్‌సింగ్, డాక్టర్ యోగిరాజ్ వైద్య, జె శివశాస్త్రి, మహ్మద్ ఇనాయత్, పి. శోభితారెడ్డి, స్వభోదయాదవ్, మందడి మహేష్‌కుమార్ యాదవ్, టి. విద్యాసాగర్‌లకు గ్లోబల్ యూత్ అవార్డులను ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈనెల 19న బొగ్గుల కుంట సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు.

ఓయూ విశ్రాంత లైబ్రేరియన్‌కు సన్మానం



అంబర్‌పేట, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): లైబ్రరీ సైన్స్ రంగంలో విశిష్ట సేవలు అందించిన ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన రిటైర్డ్ లైబ్రేరియన్ ప్రొ. ఎస్ సుదర్శనరావును రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు డా. రియాజ్ ఘనంగా సన్మానించారు. నేషనల్ లైబ్రేరియన్ డే పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ లైబ్రరీ సైన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చేగోని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీల్లో పూడికతీత పనులు

గోల్నాక, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్ అశోకానగర్, శంకర్ నగర్, ఖాద్రీబాగ్, మారుతీనగర్ బస్తీలలోని డ్రైనేజీల పూడికతీత పనులను పారిశుధ్య సిబ్బంది చేపట్టారు. దీంతో పారుదల సవ్యంగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. విషయానికొస్తే.. భారీగా కురుస్తున్న వర్షాల మూలంగా శివం నుంచి వచ్చే వర్షపునీటి వరదతో గోల్నాక డివిజన్‌లో ఉన్న పై బస్తీల్లో డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. ఇదే విషయాన్ని ఇబ్బందులు పడుతున్నాయని స్థానికులు.. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జలమండలి ఏఈ రోహిత్‌ను ఆదేశించారు. దీంతో సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

ముషీరాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ రంగానగర్‌లోని ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ సంఘసేవకుడు విశాల్ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. బైబిల్ హౌస్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం లక్ష్మి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ కవిసమ్మేళనంలో పాల్గొనేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిమ్మపూడి శ్రీరామమూర్తి తెలిపారు. త్యాగరాయగానసభలో వచ్చేనెల 14న ఉదయం ఈ సమ్మేళనం జరుగుతోందని తెలిపారు. 35 సంవత్సరాల వయసున్న కవులు, కవయిత్రులు కవి సమ్మేళనంలో పాల్గొనడానికి సెప్టెంబర్ 2వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 97041-77270 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. గౌరవ అతిథుల చేతులమీదుగా బహుమతుల ప్రదానం కూడా ఉంటుందన్నారు.

నేటి నుంచి కృష్ణాష్టమి వేడుకలు

చిక్కడపల్లి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లిలోని కృష్ణమందిరంలో ఈనెల 15నుంచి 17 వరకు మూడురోజులపాటు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు మందిరం నిర్వాహకులు డా. టి. గౌరీశంకర్ తెలిపారు. నిత్యం ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా నిత్యార్చనలు, గోపూజ, సంగీత, నృత్య భజన, సంకీర్తనలు, వేదపారాయణం, ధార్మికప్రసంగాలు ఏర్పాటు చేశామన్నారు. అతిథులుగా ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కేవీ రమణాచారి, మాజీ పీవీ నరసింహారావు సోదరులు పీవీ మనోహరరావు, ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్లు రవిచారి, పావనివినయ్‌కుమార్ డా. కేవీ కృష్ణకుమారి, చంద్రశేఖర్, గోపాలకృష్ణ పాల్గొంటారని తెలిపారు.

నివాసంపై జాతీయజెండా ఎగురవేత

చిక్కడపల్లి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా హర్‌ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా జనప్రియా అబోడ్స్ అపార్ట్‌మెంట్స్‌లోని తన నివాసంపై బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్‌తో కలిసి గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్ .. మువ్వన్నెల జాతీయ జెండాను గురువారం ఎగురవేశారు. మన భారతదేశ స్వాతంత్ర్య సాధనలో అమరులైన సమరయోధులు, మహనీయుల త్యాగాలను గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు.



తన నివాసంపై జాతీయ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రత్యేక పూజలు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తదితరులు తమిళనాడు అరుణాచలంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్వప్న, సాయికిరణ్, షెర్వాని, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

(ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి)

ప్లీజ్.. ఏడాది సమయమివ్వండి

- ● మార్కెట్ కాంప్లెక్స్ షాపుల నిర్వాహకుల విజ్ఞప్తి
- ● అధునాతన మున్సిపల్ సముదాయ నిర్మాణానికి మున్సిపల్ అధికారుల సమాయత్తం
- ● నోటీసులకు యంత్రాంగం సిద్ధం?



చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్

చిక్కడపల్లి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): "మున్సిపల్ మార్కెట్‌లో నిర్వహించుకుంటున్న షాపులు ఖాళీ చేయడానికి ఏడాది గడువు ఇవ్వాలి " అని వ్యాపారులు కోరుతున్నారు. చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్‌ను తొలగించి అధునాతన మున్సిపల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు సమాయత్తం అవుతున్నారు. అందులో భాగంగానే నెలరోజుల్లోపు ఖాళీ చేయాల్సిందేనని కరాఖండిగా చెబుతుండడంతో ఆందోళనకు గురవుతున్నారు. 40 సంవత్సరాలుగా వ్యాపారాలు చేసుకుంటున్న వారిని అర్థాంతరంగా వెళ్లగొట్టేందుకు చర్యలు తీసుకోవడం ఎంతవరకు సబబేనా? అని ప్రశ్నిస్తున్నారు. నూతన సముదాయం నిర్మాణం మూడేళ్ల వరకు జరగవచ్చని, అప్పటి వరకు ఎక్కడ నిర్వహించుకోవాలని అడుగుతున్నారు.

జూన్‌లో ఏం జరిగిందంటే..

ఈ ఏడాది జూన్‌లో జీహెచ్ఎంసీ సర్కిల్ 15 అధికారులు, సిబ్బంది పాత మార్కెట్ భవనం కూల్చివేతలకు ఈ ప్రాంతానికి రాగా వ్యాపారులు ఆందోళనకు దిగారు. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్‌తో పాటు మాజీ ఎంపీ వి. హనుమంతరావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. అధికారులతో వారు మాట్లాడి కూల్చివేతలను ఆపివేయించారు. వ్యాపారులకు సమయం ఇవ్వాలన్నారు. వీహెచ్ అప్పటికప్పుడు నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కూడా మాట్లాడారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్‌లు మార్కెట్‌లోని మహిళాభవన్‌లో సర్కిల్ 15 డీసీఎం రామానుజులు రెడ్డి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రామ్‌శెట్టి దేవేందర్‌లతో అంతర్గత సమావేశం నిర్వహించారు. అప్పుడు ఏడాది సమయం కావాలని పలువురు వ్యాపారులు కోరారు. కమిషనర్, స్థానిక కార్పొరేటర్‌తో మాట్లాడి సమయాన్ని ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని సూచించినట్లు సమావేశానంతరం వ్యాపారులు తెలిపారు. ప్రస్తుతం నోటీసులు ఇవ్వడానికి సమాయత్తమవుతున్నట్లు తెలిసింది.



ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన వ్యాపారులు (ఫైల్)

మూడు మాసాల గడువు ఇచ్చారు



వ్యాపారులు ఖాళీ చేయడానికి అధికారులు మూడునెలల గడువు ఇచ్చారు. ఇటీవల నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కూడా కలిసి వ్యాపారులు ఖాళీ చేయడానికి మూడు నెలల సమయం ఇవ్వాలని కోరారు. ఆయన మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతానన్నారు. మూడు మాసాల గడువు ఇచ్చారు.

- కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్

సమయం కావాలి



మాకు ఏడాది సమయం ఇవ్వాలి. మున్సిపల్ సర్కిల్ 15 సెక్షన్ అధికారి, సిబ్బంది వచ్చి గ్రౌండ్‌ఫ్లోర్ లేఔట్ ప్లాన్ ఇచ్చి వెళ్లారు. మా షాప్‌లు అన్నీ కూడా 21 బై 12 ఫీట్‌ల విస్తీర్ణంలోఉన్నాయి. ప్లాన్‌లో 9 బై12 ఉన్నాయి. ఇది మాకు సమ్మతం కాదు.

- అశోక్‌కుమార్, చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి

ఘనంగా రేణుకా ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవం





అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

గోల్నాక, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్ తిరుమలనగర్ సీపీఎల్ రోడ్‌లోని రేణుకాఎల్లమ్మ, నాగదేవత దేవాలయంలో గురువారం అమ్మవారి బ్రహ్మోత్సవ వేడుకలు ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మకు ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చన తదితర విశేష పూజలు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

● అమ్మవారిని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ దర్శించుకున్నారు. ఆపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆయన్ను శాలువతో సత్కరించారు.

● అమ్మవారి ఆలయాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఆయనను శాలువతో సత్కరించారు. బాగ్అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి, వివిధ పార్టీల నాయకులు సైతం పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు జైహింద్‌గౌడ్, తూర్పురాంచందర్‌రావు ముదిరాజ్, పి.రాంమోహన్‌రావు, రాజ్‌కుమార్ ఇంకా పలువురు ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులతో ఉపాధ్యాయులు

సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన తప్పనిసరి

అంబర్‌పేట, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు వారి చిన్నతనం నుంచే మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాలని అంబర్‌పేటలోని హైమావతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అవుల నిరంజన్ అన్నారు. పాఠశాలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు

చిక్కడపల్లి, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ పర్యవేక్షణలో సిబ్బంది చెకింగ్‌లు చేపట్టారు. ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని బిర్యానీ హోటళ్లు, ఇతర హోటళ్లు, లాడ్జీలు, హాస్టల్‌లు, ప్రైవేట్ సంస్థలు, సినిమా థియేటర్‌లు, ఫ్యాక్టరీలు, కంపెనీలలో సోదాలు నిర్వహించారు.

థియేటర్ల వద్ద బందోబస్తు

వార్ 2, కూలీ సినిమాల విడుదల సందర్భంగా గురువారం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య, సుదర్శన్ థియేటర్, ఆయా థియేటర్ల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ప్రతీఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలి

కవాడిగూడ , ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశభక్తి ప్రతిఒక్కరిలో పెంపొందించేందుకు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పాటుపడుతోందని కవాడిగూడ కార్పొరేటర్ జి రచనశ్రీ అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహనీయుల విగ్రహాలను శుద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా గురువారం కవాడిగూడ డివిజన్ ఏవీ కళాశాల వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేశారు. ఆపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

గోల్నాక : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపీ గోల్నాక డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాల శుద్ధి కార్యక్రమం గురువారం డివిజన్‌లోని గంగానగర్‌లో గల స్వామి వివేకానంద విగ్రహాన్ని శుద్ధి చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సూదగాని శ్రీధర్‌గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేసరి నర్సింగ్‌రావు యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మూల రవీందర్‌గౌడ్, నాయకులు వై.దామోదర్‌నాయుడు, కె.రాంచందర్, బి.ఈశ్వర్‌రావు, రమేష్, బస్వరాజ్, గాజుల గోపాల్, మహ్మద్ ఖాజా, ప్రకాష్‌రెడ్డి, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించకొని బీజేపీ చేపట్టిన మహనీయుల విగ్రహాల శుద్ధి కార్యక్రమాలలో భాగంగా బాగ్‌లింగంపల్లిలోని స్వామి వివేకానంద విగ్రహానికి రాంనగర్ కార్పొరేటర్ కె రవిచారి, నీళ్లు, పాలతో శుద్ధి చేశారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గడ్డం సతీష్, గడ్డం నవీన్, శ్రీనివాస్. ఉపేందర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గోల్నాకలో వివేకానంద విగ్రహాన్ని శుద్ధి చేస్తున్నబీజేపీ నేతలు



కొవ్వొత్తుల ర్యాలీలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సునీతారావు, ఉష్మశ్రీ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు

'ఓట్ చోరీ'కి మద్దతుగా కొవ్వొత్తులతో ర్యాలీ

రాంనగర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. ఓట్ చోరీ పోరాటానికి సంఘీభావంగా ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉష్మశ్రీ శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం అంబర్‌పేట పోలీస్ లైన్ శ్రీరమణ చౌరస్తా, అంబేడ్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హనమాంతరావు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడారు. కార్యక్రమంలో శైలజ, అస్మా, సుజాత, వనిత, బిందియా, మాధవి, షకీలా, కవిత, పద్మ, సౌమ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

బర్కత్‌పుర, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... చాకలి వెంకయ్య భార్య చాకలి మణెమ్మ(50) గురువారం యాకత్‌పురా రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

గంగతెప్ప బోనాల మహోత్సవం

చిక్కడపల్లి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గంగతెప్పోత్సవ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఈనెల 17న గంగతెప్ప బోనాలు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మల్కు మహేందర్, గుండు జగదీశ్‌బాబు తెలిపారు. గురువారం గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం ఉదయం 11 గంటలకు తెలంగాణ గంగ తెప్పోత్సవ ఊరేగింపు ఖైరతాబాద్ 7 గుడిల నుంచి హుస్సేన్‌సాగర్ చెరువు వద్దకు కొనసాగుతోందని, కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. అమ్మవారికి 551 బోనాలను సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ ప్రధానకార్యదర్శి పూస నరసింహ, నాయకులు మంగపల్లి రాజు, వైరు బాబురావు, కాపరనేని లింగం, మామిడి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.